# 31-A

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 1

## పార్టు - ఎ & బి

**తరగతి: 10** **(గరిష్ఠ మార్కులు: 40 )** **సమయం: 2.45 గం॥**

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 30 **పార్ట్ - ఎ**

**అవగాహన ప్రతిస్పందన** **12 మార్కులు**

1. ఈ కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి 1×4=4 మా ॥

శివరాజంతట మేల్కుసుంగుఁ దెరలో - స్నిగ్ధాంబుద చ్ఛాయలో
నవసౌదామినిఁ బోలు నాయవన కాంతారత్నమున్ భక్తిగా
రవముల్ వాఱగఁ జూచి పల్కె వనితా రత్నంబులీ భవ్యహైం
దవ భూజంగమ పుణ్యదేవతలు, మాతా! తప్పు సైరింపుమీ!

(లేదా)

దెసలను కొమ్మలొయ్య నతి దీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసగగ నూది నిక్కి రజనీ శ్వరుదున్నత లీలఁ బెర్చు నా
కసమును పేరి భూరుహము కాంత నిరంతర తారకాలస
త్కుసుమ చయంబు గోయుట కొకోయన, బ్రాకె సముత్సుకాకృతిన్

2. ఈ కింది వాటిలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి భావము రాయండి.

1×4=4 మా ॥

అనల జ్యోతుల నీ పతివ్రతల........................................

..........................................................................

..........................................................................

..........................................................దుశ్చారిత్రముల్ సాగునే!

(లేదా)

సురుచిర తారకా కుసుమశోభి...........................................

..........................................................................

..........................................................................

.......................................... పశ్చిమ దిక్తటంబునన్

ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4×1=4 మా ॥

గ్రామోద్ధరణం అంటూ పత్రికలలో రాసుకొంటే పనికాదు. ఉపన్యాసాలిస్తే పనికాదు. రోడ్ల వెంట మోటారు కార్లలో నాలుగుసార్లు తిరిగి నాలుగు వందలు భత్యాలు కొడితే పనికాదు. అవన్నీ రూపాయిని పదహారు చేత గుణించినట్లే వ్యర్థాలు, కాగితం మీద కోట్లు కోట్లు సంఖ్యలు వేసుకొని 'ఇంతధనం ఉంది నాకు' అని సంతోషించడం ఎలాగో అవన్నీ అలాగే. ఈ ఊహ ఆ క్షణంలో తట్టింది నాకు. ఆశ్చర్యం కలిగింది. ప్రజా సముదాయం కోరే ప్రత్యక్ష ఫలం ఆడంబరం కాదు.

ప్రశ్నలు:

3. గ్రామోద్ధరణం వేటి వలన జరగదు?
4. గ్రామోద్ధరణం ఎలా జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు?
5. రచయిత దృష్టిలో వ్యర్థమైనది ఏది?
6. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## స్వీయ రచన

18 మార్కులు

ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4×2=8 మా ॥

7. లక్ష్య లక్షణ గ్రంథకర్తగా ప్రఖ్యాతిపొందిన పరవస్తు చిన్నయసూరి గురించి రాయండి.
8. రాజధానీ నగరం ఎలా ఉండాలి? మామూలు నగరాలకు రాజధాని నగరానికి గల తేడాలు వివరించండి.
9. వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని వివరించండి.
10. శివాజీ కోపానికి కారణమేమిటి? శివాజీ కోపంలో ఎలా ఉన్నాడు?

ఈ కింది వాటిలో ప్రతి విభాగం నుండి ఒక ప్రశ్నకు **10** లేక **12** వాక్యాల్లో జవాబు రాయండి

**2X5=10 మా ||**

11. "స్త్రీ రత్నములు పూజ్యులు" అన్న శివాజీ మాటలను మీ సొంత అనుభవాలతో సమర్థించండి.

(లేదా)

కవి వెన్నెలను వర్ణించిన విధానాన్ని వివరించండి.

12. అమరావతి అద్భుతమైన శిల్పకళలకు కాణాచి అని నిరూపించండి.

(లేదా)

అర్థనాశం, మనస్తాపం, గృహమందలి దుశ్చరితం, వంచనం, పరాభవం – వీటిని సోదాహరణంగా విశ్లేషించండి.

Regd.No. [ ] **68-B** Marks: [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## కాంపోజిట్ కోర్సు - తెలుగు

## పార్టు - బి

**(గరిష్ఠ మార్కులు: 20)**

**తరగతి: 10**

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 4 | 5 - 12 | 1 - 20 | 32 | |
| కేటాయించిన మార్కులు | 15 | 25 | 20 | 60 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................................. క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

## III భాషాంశాలు : (20 మార్కులు)

సూచనననుసరించి గీతగీసిన పదాలకు సరైన జవాబును బ్రాకెట్లో రాయండి **20 × 1 = 20**

1. రాముని పాదధూళి సోకి అహల్య జన్మ <u>పునీతమైనది</u> - అర్థం గుర్తించండి. ( )

   ఎ) పవిత్రమైనది బి) జన్మించినది సి) వెలుగునిచ్చింది డి) చీకటినిచ్చింది

2. గృహమును ధరించునది - అనే వ్యుత్పత్త్యర్థం గల పదమేది? ( )

   ఎ) గ్రంధి బి) స్యంది సి) పురంధ్రి డి) సైరంధ్రి

3. <u>తల్లి</u> దైవంతో సమానం - పర్యాయపదాలు గుర్తించండి. ( )

   ఎ) తండ్రి, కొడుకు బి) మాత, జనని సి) తండ్రి, తాత డి) అక్క, చెల్లి

4. వర్షం పడినప్పుడు నీటి <u>ప్రవాహం</u> అధికంగా ఉంటుంది. - నానార్థాలు గుర్తించండి. ( )

   ఎ) వెల్లి, పరంపర బి) కాలం, విల్లు సి) దుఃఖం, శూన్యం డి) బాణం, రెల్లు

5. విద్యార్థులు స్వచ్ఛభారత్ <u>ప్రతిజ్ఞ</u> చేశారు - వికృతి పదం గుర్తించండి. ( )

   ఎ) ప్రతిమ బి) ప్రతీక సి) ప్రదీప్తి డి) ప్రతిన

6. <u>నవ్యాంధ్ర</u>కు రాజధాని అమరావతి - సంధిని గుర్తించండి. ( )

ఎ) సవర్ణదీర్ఘ సంధి బి) గుణసంధి సి) వృద్ధిసంధి డి) యణాదేశసంధి

7. తన యొక్క భాష - విగ్రహ వాక్యాన్ని సమాస పదంగా కూర్చండి. ( )

ఎ) విభాష బి) పరభాష సి) తనభాష డి) అన్యభాష

8. <u>శిరీష పుష్పం</u> సుకుమారమైనది - ఏ సమాసమో గుర్తించండి. ( )

ఎ) విశేషణ పూర్వపద కర్మధారయ బి) సంభావనా పూర్వపద కర్మధారయ

సి) ద్విగు సమాసం డి) రూపక సమాసం

9. <u>భూరుహం</u> అనే పదం ఏ గణం అవుతుంది? ( )

ఎ) 'భ' గణం బి) 'మ' గణం సి) 'త' గణం డి) 'ర' గణం

10. "మత్తేభం" పద్యం లోని గణాలను గుర్తించండి. ( )

ఎ) భ,ర,న,భ,భ,ర,వ బి) న,జ,భ,జ,జ,జ,ర సి) స,భ,ర,న,మ,య,వ డి) మ,స,జ,స,త,త,గ

11. "మకరంద బిందు బృంద రసస్యందన మందరమగు మాతృభాషయే"
- ఇందులోని అలంకారాన్ని గుర్తించండి. ( )

ఎ) వృత్త్యనుప్రాస బి) ఛేకానుప్రాస సి) లాటానుప్రాస డి) అంత్యానుప్రాస

12. జాతి క్రియాదులచే ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం అనే లక్షణం ఏ అలంకారానికి చెందింది( )

ఎ) ఉపమ బి) ఉత్ప్రేక్ష సి) అతిశయోక్తి డి) స్వభావోక్తి

13. రాజు రాజధానికి వెళ్ళాడు. రాజు సచివాలయాన్ని సందర్శించాడు. ( )

ఎ) రాజు రాజధానికి వెళ్ళి, సచివాలయాన్ని సందర్శించలేదు

బి) రాజు సచివాలయాన్ని సందర్శించి, రాజధానికి వెళ్ళాడు

సి) రాజు రాజధానికి వెళ్ళి, సచివాలయాన్ని సందర్శించాడు

డి) రాజు రాజధానికి వెళ్ళకనే సచివాలయాన్ని సందర్శించాడు

14. వెన్నెల కాస్తే కలువలు వికసిస్తాయి. - ఇది ఏ కరమైన సంశ్లిష్ట వాక్యం ( )

ఎ) క్త్వార్థం బి) శత్రర్థకం సి) అప్యర్థకం డి) చేదర్థకం

15. మీకు మేలుకలుగుగాక! ఇది ఏ రకమైన వాక్యం? ( )

ఎ) సామర్థ్యార్థకం బి) ఆశీరార్థక సి) తద్ధర్మార్థక డి) అప్యర్థక

16. నీవు వెన్నెలను చూశావా? – ఇది ఏకరమైన వాక్యం. ( )

ఎ) ప్రశ్నార్థకం బి) ఆశ్చర్యార్థకం సి) విధ్యర్థకం డి) అనుమత్యర్థకం

17. తన దగ్గరున్న ఆస్తి అంతా పోవడం – అనే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు ( )

ఎ) ఉన్నదంతా ఊడ్చుకుపోవడం బి) పట్టణాలను అభివృద్ధిపరచడం

సి) చూసినదంతా పోవడం డి) చూసినదంతా రావడం

18. గ్రామోద్ధరణం – అనే జాతీయానికి అర్థం ఏమిటి? ( )

ఎ) పట్టణాలను ధ్వంసం చేయడం బి) పట్టణాలను అభివృద్ధి పరచడం

సి) గ్రామాలకు అన్ని సౌకర్యాలు కల్పించడం డి) గ్రామాలకు అన్ని అసౌకర్యాలను కల్పించడం

19. పొద్దస్తమానం: (సొంత వాక్యం రాయండి).

______________________________________

20. సాన్నిధ్యం: (సొంత వాక్యం రాయండి).

______________________________________